ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 25.06.2026 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 1975 నాటి అత్యవసర పరిస్థితి కాలంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం పోరాడిన వీరులకు ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా ఈరోజు నివాళులర్పించారు.
2. వారణాసి అంతర్జాతీయ విమానాశ్రయం నుండి మొట్టమొదటి ఈజీ కనెక్ట్ విమాన సర్వీసును పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఈరోజు ప్రారంభించారు.
3. వెనుజులాలో ఈ రోజు సంభవించిన భూకంపాల కారణంగా 32 మంది మరణించగా, 700 మందికి పైగా గాయపడ్డారని ఆ దేశ అధ్యక్షుడు డెల్సీ రోడ్రిగ్జ్ తెలిపారు.
4. ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఈరోజు మాంచెస్టర్‌లో జరిగే గ్రూప్-ఎ మ్యాచ్ లో భారత జట్టు బంగ్లాదేశ్ జట్టుతో తలపడుతుంది.

------------------------------------

**PM- SAMVIDHAAN HATYA DIWAS**

1975 నాటి అత్యవసర పరిస్థితి కాలంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం పోరాడిన వీరులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు నివాళులర్పించారు. దేశ చరిత్రలోనే ఎమర్జెన్సీ కాలం అత్యంత చీకటి అధ్యాయాలలో ఒకటిగా అభివర్ణించిన మోదీ, ఎమర్జెన్సీ అనేది రాజ్యాంగంపై జరిగిన ప్రత్యక్ష దాడి అని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఆ కాలంలో పౌర స్వేచ్ఛను తాత్కాలికంగా రద్దు చేయడం, భావప్రకటన స్వేచ్ఛపై ఆంక్షలు విధించడం, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలను అరెస్టు చేయడం వంటివి జరిగాయని చెప్పారు. రాజ్యాంగం 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు, హక్కులు ,

విధులను ప్రతిబింబిస్తుందని మోదీ పేర్కొన్నారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం , సౌభ్రాతృత్వం అనే సూత్రాలను పరిరక్షించేందుకు భారత్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని చెప్పారు.

**NSD**

--------------------------------

**VP- SAMVIDHAAN HATYA DIWAS**

1975 నాటి అత్యవసర పరిస్థితి కాలంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఎదురొడ్డి నిలిచిన వీరులకు ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ నివాళులర్పించారు. దేశ చరిత్రలోనే అత్యంత చీకటి అధ్యాయాలలో ఒకటైన ఆ సమయంలో, వారి ధైర్యసాహసాలు రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాయని కొనియాడారు. ఆ కాలంలో పౌర హక్కులు రద్దు చేశారని, భావప్రకటన స్వేచ్ఛ హరించుకుపోయిందని, ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకమైన సంస్థలు బలహీనపడ్డాయని సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు.

**NSD**

--------------------------------

**SHAH - SAMVIDHAAN HATYA DIWAS**

ప్రజాస్వామ్య విలువలను రక్షించడం కోసం అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా పోరాడిన ప్రజాస్వామ్య యోధులందరికీ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు నివాళులర్పించారు. 1975 జూన్ 25 అనేది భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయమని అమిత్ షా పేర్కొన్నారు. దేశ ప్రజల జ్ఞాపకాల్లో ఈ చీకటి అధ్యాయాన్ని సజీవంగా ఉంచడానికి, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యంపై, రాజ్యాంగంపై మళ్లీ ఎప్పుడు అలాంటి దాడి చేయకుండా చూసేందుకే మోదీ ప్రభుత్వం జూన్ 25ను సంవిధాన్ హత్యా దివస్ గా పాటిస్తోందని హోంమంత్రి స్పష్టం చేశారు.

**NSD**

--------------------------------

**SHAH- BABA BANDA SINGH BAHADUR**

బాబా బందా సింగ్ బహదూర్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆయనకు నివాళులర్పించారు. బాబా బందా సింగ్ బహదూర్ గొప్ప యోధుడని, ఖల్సా సైన్యానికి మొదటి జనరల్ అని, అసమాన పరాక్రమానికి చిహ్నమని కొనియాడారు. మాతృభూమి, , ఆత్మగౌరవ రక్షణకు అంకితమైన బాబా బందా సింగ్ బహదూర్, తన అసమాన ధైర్యం, నైపుణ్యం కలిగిన నాయకత్వంతో ముఘల్ సైన్యాన్ని అనేక సందర్భాల్లో ఓడించి, ముఘల్ అణచివేత నుండి విముక్తి చేశారని , రైతులకు వారి హక్కులు , ప్రతిఫలం దక్కేలా చూసేందుకు బాబా బందా సింగ్ బహదూర్ ఒక న్యాయబద్ధమైన వ్యవస్థను స్థాపించారని సామాజిక మద్యమ వేదికగా అమిత్ షా పేర్కొన్నారు.

**NSD**

-------------------------------

**DAY VARANASI AIRPORT**

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఈరోజు ఉత్తరప్రదేశ్ లోని వారణాసి లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయం నుండి మొట్టమొదటి ఈజీ కనెక్ట్ విమాన సర్వీసును ప్రారంభించారు. వారణాసిని ఢిల్లీ మీదుగా ప్రపంచంతో అనుసంధానించే ఈ మొదటి హబ్ అండ్ స్పోక్ విమాన సర్వీస్, దేశ నలుమూలలను ప్రపంచంతో, ప్రపంచాన్ని భారత్‌తో సులభంగా అనుసంధానించే లక్ష్యంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ కొత్త హబ్ అండ్ స్పోక్ మోడల్ దేశ ప్రజల ప్రయాణ విధానంలో ఒక చారిత్రాత్మక మార్పుకు దారితీస్తుందని అన్నారు. దేశంలో ఏ నగరంలో నివసిస్తున్నప్పటికీ, ఎవరైనా సరే తమ స్వంత నగరం నుంచే అంతర్జాతీయ ప్రయాణాన్ని ప్రారంభించవచ్చని, మన దేశ విమానాల్లోనే ప్రపంచవ్యాప్తంగా సులభంగా, నమ్మకంతో ప్రయాణించవచ్చని చెప్పారు. గడిచిన 12 ఏళ్లలో విమానాశ్రయాల సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువైందని, 2014లో 74 గా ఉన్న విమానాశ్రయాల సంఖ్య నేడు 160కి పైగా పెరిగిందని తెలిపారు. రాబోయే ఆరు వారాల్లో మరో ఆరు విమానాశ్రయాలను ఈ మోడల్‌తో అనుసంధానిస్తామని మంత్రి తెలిపారు.

**Byte - Ram Mohan Naidu**

**NSD**

-------------------------------

**GOYAL-UK VISIT**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు నుండి మూడు రోజుల పాటు లండన్‌లో పర్యటిస్తారు.. భారత్-యూకే ఆర్థిక, వాణిజ్య ఒప్పందం వచ్చే నెల 15వ తేదీ నుండి అమలులోకి రానున్న నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.లండన్ పర్యటనలో భాగంగా, బ్రిటన్ వ్యాపార, వాణిజ్య శాఖ కార్యదర్శి పీటర్ కైల్‌తో గోయల్ ఉన్నత స్థాయి ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించనున్నారు. భారతీయ ఎగుమతుల మార్కెట్ పరిధిని పెంచేందుకు సంబంధించిన అంశాలపై ఇరు దేశాలు చర్చించనున్నాయి.

ఈ పర్యటనలో గోయల్ ఇండియా గ్లోబల్ ఫోరమ్  ప్రారంభ సెషన్‌లో ప్రసంగించడంతో పాటు HSBC, రోల్స్ రాయిస్ వంటి ప్రముఖ అంతర్జాతీయ కంపెనీల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో సమావేశమవుతారు. 2030 నాటికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 120 బిలియన్ యూఎస్ డాలర్లకు చేర్చాలనే ఉమ్మడి లక్ష్య సాధనకు  ఈ పర్యటన దోహదపడుతుందని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-------------------------------

**RAM JANMABHOOMI SC**

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు వచ్చిన విరాళాల నిర్వహణపై కోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని దాఖలైన పిల్ పై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు ఈరోజు నిరాకరించింది. అయితే, ఈ వ్యవహారాన్ని నిర్ణీత సమయంలో విచారణకు స్వీకరిస్తామని పిటిషనర్‌కు కోర్టు హామీ ఇచ్చింది.కీలక ఆధారాలను సంరక్షించేందుకు వీలుగా అత్యవసర విచారణ జరపాలని న్యాయమూర్తులు బి.వి.నాగరత్న, జాయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనానికి పిటిషనర్, న్యాయవాది నరేంద్ర కుమార్ గోస్వామి విజ్ఞప్తి చేశారు. అయోధ్యలోని రామాలయంలో విరాళాలు, కానుకలకు సంబంధించిన సిసిటివి ఫుటేజ్, డిజిటల్ చెల్లింపుల రికార్డులను భద్రపరచాలని ఈ పిటిషన్ కోరింది. అలాగే ట్రస్ట్ నిధుల నిర్వహణలో పారదర్శకత, విరాళాలపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని పేర్కొంది. ఆర్థిక అక్రమాలు జరిగాయనే ఆరోపణల

నేపథ్యంలో, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆదేశించిన ప్రత్యేక విచారణ సంఘం దర్యాప్తును పిటిషన్ ప్రస్తావించింది. ఈ కేసు కేవలం విరాళాల నిర్వహణకు సంబంధించిందేనని, మతపరమైన ఆచారాలలో జోక్యం చేసుకోవడం లేదని పిటిషనర్ స్పష్టం చేశారు. మరోవైపు, లక్నో డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ పంత్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల SIT ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఆలయ నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ ఇంకా కొనసాగుతోంది.

**NSD**

--------------------------------

## REV. VENEZUELA - EARTHQUAKE

వెనుజులాలో ఈ రోజు ఉదయం సంభవించిన వరుస భూకంపాల కారణంగా 32 మంది మరణించారని, 700 మందికి పైగా గాయపడ్డారని ఆ దేశ అధ్యక్షుడు డెల్సీ రోడ్రిగ్జ్ తెలిపారు. కారకాస్, పరిసర ప్రాంతాలలో పలు భవనాలు కూలిపోవడంతో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. జాతిని ఉద్దేశించి ప్రసంగించిన రోడ్రిగ్జ్.. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు విద్యార్థులకు క్లాసులను, అత్యవసరం కాని ఇతర కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

**NSD**

--------------------------------

## PM- VENEZUELA EARTHQUAKE

వెనిజులాలో సంభవించిన తీవ్ర భూకంపాల వల్ల జరిగిన నష్టంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. వెనిజులా ప్రభుత్వానికి, ఆ దేశ ప్రజలకు, మోదీ తన సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ విపత్తు వల్ల ప్రభావితమైన వారందరికీ భారత్ అండగా ఉంటుందని , అన్ని సహాయ సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉందని సామాజిక మద్యమ వేదికగా పేర్కొన్నారు.

**NSD**

--------------------------------

## IMD-WEATHER

తెలంగాణ, కర్ణాటక, జార్ఖండ్, కొంకణ్ , గోవా, మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ,సిక్కిం పరిసర ప్రాంతాలలో  ఈ రోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. బీహార్, జార్ఖండ్, మధ్య మహారాష్ట్ర, ,పశ్చిమ మధ్యప్రదేశ్, పశ్చిమ రాజస్థాన్‌లలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ సంస్థ పేర్కొంది.

రాబోయే రెండు మూడు రోజుల్లో ఢిల్లీ, చండీగఢ్, హర్యానా, జమ్మూ కాశ్మీర్, లడఖ్, పంజాబ్, ఉత్తరాఖండ్ , ఈశాన్య ప్రాంతంలోని కొన్ని ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు మరియు బలమైన గాలులతో కూడిన పిడుగులు పడే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ అంచనా వేసింది. అండమాన్ , నికోబార్ దీవులు, తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, తూర్పు రాజస్థాన్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, విదర్భ, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ ,సిక్కింలలో ఇటువంటి పరిస్థితులు ఉండే అవకాశం ఉందంది. అలాగే, ఈ రోజు బీహార్, తూర్పు మధ్యప్రదేశ్ , తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో వడగాల్పులు  వీచే అవకాశం ఉందని IMD అంచనా వేసింది.

**NSD**

-------------------------------

**T20 WC - IND A VS BAN A**

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఈరోజు మాంచెస్టర్‌లోని ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరిగే గ్రూప్-ఎ మ్యాచ్ లో భారత్, బంగ్లాదేశ్‌తో తలపడుతుంది . భారత కాలమానం ప్రకారం రాత్రి 7 గంటలకు ప్రారంభం కానుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత మహిళల జట్టు ప్రస్తుతం ఆడిన 3 మ్యాచ్‌లలో 2 గెలిచి గ్రూప్-ఎలో రెండో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్ 2 మ్యాచ్‌లు గెలిచినప్పటికీ, రన్ రేట్ కారణంగా నాలుగో స్థానంలో ఉంది.భారత్ తన చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌పై 64 పరుగుల భారీ విజయంతో ఈ  టోర్నీ  ప్రారంభించింది, ఆ తర్వాత నెదర్లాండ్స్‌పై 95 పరుగుల తేడాతో మరో విజయాన్ని అందుకుంది. అయితే, గత మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై భారత్ 6 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది.

**NSD**

-------------------------------

**DAY. FIFA WORLD CUP**

ఫిఫా ప్రపంచ కప్ ఫుట్ బాల్ లో భాగంగా ఈ రోజు ఉదయం మాంటెర్రేలో జరిగిన గ్రూప్ 'ఎ' మ్యాచ్‌లో సౌత్ ఆఫ్రికా 1-0 తేడాతో సౌత్ కొరియాపై విజయం సాధించి, ప్రపంచ కప్ చరిత్రలో తొలిసారిగా నాకౌట్ దశకు చేరుకుంది. అంతకుముందు మెక్సికో సిటీలో జరిగిన మ్యాచ్‌లో మెక్సికో 3-0 తేడాతో చెక్ రిపబ్లిక్‌ను ఓడించింది. ప్రపంచ కప్ గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ మెక్సికో విజయం సాధించడం ఇదే తొలిసారి. మరోవైపు, అట్లాంటాలో జరిగిన గ్రూప్ 'సి' మ్యాచ్ లో మొరాకో 4-2 తేడాతో హైతీని ఓడించి నాకౌట్ రౌండ్‌లోకి దూసుకెళ్లింది.

**NSD**

-------------------------------

**SHUKLA DP-I 25.06.2026**

**PM- SAMVIDHAAN HATYA DIWAS**

Prime Minister Narendra Modi today paid homage to all those who stood firm in defence of democratic values during the Emergency, describing the period as one of the darkest chapters in India's history. In a social media post, Mr Modi said the Emergency was a direct assault on the Constitution. He said it witnessed the suspension of civil liberties, curbs on freedom of expression, and the arrest of political leaders, journalists, and social workers. The Prime Minister added that institutions which form the bedrock of the country's democracy also came under assault during the period.

The Prime Minister said the Emergency also revealed the extraordinary courage of countless citizens who refused to remain silent and upheld the ideals enshrined in the Constitution. Mr Modi said the Constitution embodies the aspirations, rights and duties of 140 crore Indians. He stressed that India remains committed to safeguarding the principles of justice, liberty, equality, and fraternity.

**ANKIT/ISHANI/0940 HRS**

**SHUKLA DP-I 25.06.2026**

**SHAH- BABA BANDA SINGH BAHADUR**

Union Home Minister Amit Shah paid homage to Baba Banda Singh Bahadur on his martyrdom day. In a social media post, Mr. Shah said that Baba Banda Singh Bahadur was a great warrior, the first general of the

Khalsa Army, and a symbol of unmatched valour. He added that Baba Banda Singh Bahadur, who was dedicated to the protection of the motherland, religion, and self-respect, defeated the Mughal army on several occasions through his unparalleled courage and skilful leadership, and liberated a vast region from Mughal oppression. Mr. Shah said that Baba Banda Singh Bahadur established a just system to ensure that farmers received their rightful dues. He also noted that despite enduring unbearable torture, Baba Banda Singh Bahadur did not accept religious conversion.

**<><>ANKIT/ISHANI/0945 HRS**

**SHUKLA MP-I 25.06.2026**

**SHAH - SAMVIDHAAN HATYA DIWAS**

Home Minister Amit Shah today paid homage to all those warriors of democracy who fought against the Emergency to protect democratic values. In a social media post, Mr Shah said that 25 June 1975 is that dark chapter in the history of Indian democracy, when the arrogance and greed for power of Indira Gandhi and the Congress Party attempted to crush the soul of the Constitution, the freedom of the press, and the right to expression. The Home Minister stated that the purpose of the Modi government observing 25th June as 'samvidhaan hatya diwas' is to keep this dark chapter alive in the nation's memory and to ensure that the Congress Party can never again inflict such an assault on democracy and the Constitution in the future.

**<><>NITIKA/AKSHIT/1035 HRS**

**SHUKLA MP-I 25.06.2026**

**VP- SAMVIDHAAN HATYA DIWAS**

Vice President CP Radhakrishnan has paid tributes to all the brave souls who stood firm in defence of democratic values during the Emergency declared in 1975. He said their courage safeguarded the spirit of the Constitution during one of the darkest chapters in India’s history. In a social media post, Mr. Radhakrishnan said the Emergency stands as a solemn reminder of a time when constitutional values were severely tested. He said civil liberties were suspended, freedom of expression was curtailed, and institutions central to the democratic framework were undermined. The Vice President said that with the Constitution as the guiding light, the country must reaffirm its unwavering commitment to its ideals and continue to build

an India rooted in justice, liberty, equality and fraternity.

**<><>AKSHIT/ISHANI/1025 HRS**

**SHUKLA DP-I 25.06.2026**

**DAY VARANASI AIRPORT**

Civil Aviation Minister K Ramohan Naidu today inaugurated the first Easy Connect flight from Varanasi's Lal Bahadur Shastri International Airport in Uttar Pradesh. The first hub and spoke flight connecting Varanasi to the world via Delhi is aimed at linking the length and breadth of India seamlessly with the world, and vice versa. Speaking on the occasion, the minister said that the new hub and spoke model paves the way for a monumental shift in how citizens travel. He said that regardless of the city one lives in India, one can begin their international journey from their home city and travel across the globe with ease and confidence, on India's own wings. He highlighted the development made by government in aviation sector in 12 years. He said that under Prime Minister Narendra Modi, number of operational airports in India has more than doubled, surging from 74 airports in 2014 to over 160 today.The minister announced that hat six more airports will be integrated into this Hub and Spoke model within the next six weeks.

**Byte- Ram Mohan Naidu**

**AMAN/VARANASI/MAIL/0824**

**TAPAN DP-II**

**25.06.2026**

**REV. VENEZUELA - EARTHQUAKE**

Venezuelan President Delcy Rodríguez has declared a state of emergency in the country following back-to-back earthquakes of magnitude 7.2 and 7.5 caused multiple buildings collapse in Caracas and surrounding areas this morning. Addressing the nation, Ms Rodríguez announced the suspension of classes for students and non-essential activities until further notice. She also activated public and private health network in the most affected areas. Meanwhile, rescue operations are underway at several sites where large structures were collapsed after powerful shocks.

**President Delcy Rodríguez said that 32 people have died and more than 700 have been injured following a series of powerful**

**earthquakes. Authorities are continuing rescue and recovery operations in the affected regions. The death toll and number of injuries are expected to rise as emergency teams assess the full extent of the damage.**

**<><><>CB/NET/1044 HRS**

**TAPAN DP-I 25.06.2026**

**PM- VENEZUELA EARTHQUAKE**

Prime Minister Narendra Modi has expressed sorrow over the devastation caused by the severe earthquakes in Venezuela. In a social media post, Mr. Modi extended condolences to the Government and the people of Venezuela, especially the families who lost their loved ones. He prayed for the speedy recovery of those injured. He said India stands in solidarity with all those affected and assured to extend all possible assistance.

**<><>VISHNU/ISHANI/0958 HRS**

**GOYAL-UK VISIT**

Union Commerce and Industry Minister Piyush Goyal will embark on a three-day official visit to London, United Kingdom today. The Commerce and Industry Ministry said that the visit comes ahead of the entry into force of the landmark India-UK Comprehensive Economic and Trade Agreement (CETA) and the companion Double Contribution Convention (DCC) on 15th of next month. During the visit, Mr Goyal will hold a high-level bilateral meeting with the United Kingdom's Secretary of State for Business and Trade, Peter Kyle. The discussions will focus on preparations for the implementation of the trade pact, including regulatory coordination, customs facilitation and tariff liberalisation commitments aimed at enhancing market access for Indian exports.

The Ministry said two sides will also review the operational roadmap for the DCC, which is expected to support greater mobility of professionals and businesses between the two countries. Discussions will further cover market access in services sectors and measures to strengthen bilateral trade and investment ties. During the visit, Mr Goyal will also address the opening plenary session of the India Global Forum in London on the theme, Capital, Innovation and the UK-India Moment. He will participate in a series of Government-to-Business engagements with industry leaders and investors as

well. The Minister is also scheduled to hold interactions with senior executives of leading global companies, including HSBC and Rolls-Royce, and take part in a business session organised by the UK-India Business Council. He will also lead a roundtable discussion hosted by Asia House with representatives of major global financial and industrial institutions.

**TAPAN DP-II**
**25.06.2026**
**RAM JANMABHOOMI SC**

The Supreme Court today declined an urgent hearing on a PIL seeking a court-monitored probe into the handling of donations received by the Shri Ram Janmabhoomi Teerth Kshetra Trust. However, the court assured the petitioner that the matter would be listed in due course.

Appearing as petitioner-in-person, advocate Narendra Kumar Goswami submitted before a Bench of Justices B.V. Nagarathna and Joymalya Bagchi that his immediate prayer was confined to securing an urgent listing to ensure the preservation of crucial evidence. The petition seeks preservation of CCTV footage, digital payment records and other evidence related to donations and offerings at the Ram Temple in Ayodhya. It also calls for a forensic audit of donations received by the Trust and greater transparency in temple fund management.

The plea cites alleged financial irregularities and refers to an ongoing Special Investigation Team probe ordered by the Uttar Pradesh government. The petitioner clarified that the case concerns only the administration of donations and does not seek interference in religious practices.

Meanwhile, a three-member SIT headed by Lucknow Divisional Commissioner Vijay Vishwas Pant recently submitted its preliminary findings to the state government, and a detailed investigation into the alleged embezzlement of temple funds remains underway.

**<><><>JIGYASA/IANS/1155 HRS**

**T20 WC - IND A VS BAN A**

In the ICC Women's T20 World Cup, India will take on Bangladesh in the Group A clash at the Emirates Old Trafford in Manchester today. The match is scheduled to begin at 7 PM, Indian Time. Harmanpreet Kaur-led

Women in Blue are currently placed second in Group A, having won 2 out of 3 matches. Bangladesh have also won 2 matches, but they are placed fourth due to lower Net Run Rate.

India began their T20 World Cup campaign against arch rivals Pakistan with a dominant 64-run victory, followed by another 95-run win over Netherlands. However, their winning streak got broken in last match against South Africa where they faced a 6-wicket defeat.

**SHUKLA MP-I 25.06.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over parts of Coastal Karnataka, Jharkhand, Konkan and Goa, Maharashtra, Telangana, Odisha, Sub-Himalayan West Bengal, and Sikkim today. The weather agency has forecast thundersqualls over Bihar, Jharkhand, Madhya Maharashtra, Marathwada, West Madhya Pradesh, and West Rajasthan. The Met Department has also predicted thunderstorms accompanied by lightning and gusty winds over Delhi, Chandigarh, Haryana, Jammu and Kashmir, Ladakh, Punjab, Uttarakhand, and parts of the North-Eastern region during the next two to three days. Similar conditions are likely to prevail over the Andaman and Nicobar Islands, Coastal Andhra Pradesh, East Madhya Pradesh, East Rajasthan, Odisha, Chhattisgarh, Vidarbha, Tamil Nadu, Puducherry, Karaikal, Telangana, West Bengal, and Sikkim during the same period.

The IMD has also forecast heatwave conditions at isolated places over Bihar, East Madhya Pradesh, and East Uttar Pradesh today.

**ISHANI/0741**

**SHUKLA DP-II**

**25.06.2026**

**DAY. FIFA WORLD CUP**

**In Football, South Africa advanced to the knockout phase of the FIFA World Cup for the first time with a 1-nil victory over South Korea in Monterrey this morning. Thapelo Maseko hit the only goal for South Africa in the Group A match.**

**Earlier, Mexico defeated Czech Republic 3-nil to win all three of its World Cup group-stage matches for the first time in Mexico City this morning. Mateo Chávez and Julián Quiñones scored goals for the Mexoci in a six-minute span early in the second half.**

Meanwhile, Morocco stormed into the knockout rounds beating Haiti 4-2 in an entertaining Group C clash in Atlanta this morning. Haiti will exit the tournament frustrated to not have come up with more. Morocco's Achraf Hakimi was named the Man of the Match for his one goal and one assist.

Earlier, Vinícius Júnior's two goals helped five-time World Cup champion Brazil beat Scotland 3-nil in Miami. With this win, Brazil advanced to the knockout stage as the Group C winner. Vinícius scored in the seventh minute and again just before halftime. Brazil reached the knockout rounds for the 15th consecutive World Cup.

Moreover, Qatar got eliminated from the World Cup after a 3-1 defeat against Bosnia and Herzegovina in Seattle. With this win, Bosnia have kept their World Cup campaign alive, relying on other groups to reach the Round of 32 for the first time in the history.

Earlier today, Ruben Vargas and Johan Manzambi scored to guide Switzerland to a 2-1 victory over Canada in their Group B match in Vancouver. Promise David scored a late goal for Canada. With this result, Switzerland topped Group B with 7 points to reach the Round of 32 while Canada reached the knockout stages for the first time ever with 4 points from 3 matches.

**CHIRAG/NET/0853**